3

# శ్రీ గురుదేవులు దేవతాశక్తుల సేవను ప్రసాదించేవారు

శేషనివాస్ అనే ఈ దేవాలయము శ్రీ శేషదేవుల నివాసముతో రక్షణ కవచముగా మారిపోయినది.

శ్రీ శేషదేవులు సద్గురువుగా కొలువైయున్న శ్రీ శేషసత్సంగములో ఎల్లవేళలా నిరాకార దైవీశక్తులు కొలువైయుండేవారు. సత్సంగ సభ్యుల దేహములను ఆధారము చేసుకుని నిరాకారశక్తులే సత్కర్మను చేసెడివారు, సత్యజ్ఞానము తెలిపెడివారు.

భగవంతుడు మన జీవితంలో చేసియున్న సేవను మనము గుర్తించుకోకపోయినచో, ఇకముందు భగవంతుడు మనకు చేయబోయే సేవకు మనమే అడ్డు అయిపోతాము.

